

వెంకట్‌రావుపేట ప్రచారంలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్



ఆమనగల్లు: నాగిళ్లలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, నాయకులు

# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి..

- పార్టీలో చేరిన వారికి అండగా ఉంటా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు/తలకొండపల్లి, నవంబర్ 14: బీఆర్ఎస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన, అభివృద్ధి , సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రకటించిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం మాడ్గుల మండలం గిరికొత్తపల్లికి చెందిన యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు దాదాపు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి , కార్యకర్తకు అండగా ఉంటానని, పార్టీని నమ్ముకుని వచ్చిన వారిని కంటికి రెప్పలా కాపాడుతామని అన్నారు. ఈనెల 30న జరగబోయే ఎలక్షన్‌లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కోరారు. అంతకు ముందే ఆమనగల్లు పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడ్గుల మండ లం అప్పారెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రాంరెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని , గోలీ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన మృతదేహాన్ని సందర్శించి, పాడే మోసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు, నేనావత్ పత్యానాయక్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, నారాయణ, ఎంపీటీసీలు కుమార్, జైపాల్‌రెడ్డి, రఘు, రాములు, జహంగీర్, అల్లాజీ, సాయిలు, రమేశ్, తోట కృష్ణ, బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు ప్రసాద్, వెంకటేశ్, కిరణ్, సైదులు, జగన్, గోపి, అచ్చయ్య, రామలింగం, చాంద్ పాషా నాయకులు లండం యాదయ్య, మైసయ్య, హనీఫ్, అక్బర్, అప్సర్, వరికుప్పల గణేశ్, గణేశ్, రేవల్లి యాదగిరి, రాము, శివ, శ్రీకాంత్, పాషా, హైమద్ పాషా, శేఖర్, మహేశ్ ఉన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టండి

అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులోని శ్రీనివాసకాలనీ, బుడగ జంగాల కాలనీల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకుడు బన్నే శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, నాయకులు అర్జున్ రావు, పత్యానాయక్, సయ్యద్ ఖలీల్, శ్రీనివాస్, నారాయణ, కుమార్, రఘు, ఉప్పుల రాములు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

### బీఆర్ఎస్‌ను మళ్లీ ఆశీర్వదించాలి

తెలంగాణలో సంక్షేమ పాలన అందాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండలంలోని వెంకట్‌రావుపేట, గట్టుఇప్పలపల్లిలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయమ్మ, గోపాల్‌నాయక్, మైమావతి, చంద్రయ్య, లక్ష్మన్‌నాయక్, ఈశ్వర్‌నాయక్, మాజీ సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు శరత్‌చంద్రశర్మ, వెంకటయ్య, దశరథ్‌నాయక్ పాల్గొన్నారు.



తాండ్రలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## తాండ్రలో ఇంటింటి ప్రచారం

కల్వకుర్తి, నవంబర్ 14: బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను ఎమ్మెల్యే గెలిపించుకుని.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరుతూ మంగళవారం కల్వకుర్తి మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ఓటర్లకు వివరించారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారం చేపట్టనున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్‌లు రెట్టింపు అవుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, కారు గుర్తుకు ఓటువేసి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఈశ్వరయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులపై విషం కక్కుతున్న రేవంత్‌రెడ్డి

వెల్దండ నవంబర్ 14: రాష్ట్ర రైతాంగానికి 24 గంటల కరెంట్ కావాలో, 3 గంటల కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంపు సెట్లకు 3 గంటల కరెంట్ సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతాంగంపై విషం కక్కుతున్నాడని, ప్రజలు రేవంత్‌రెడ్డి మాటలను గమనించి, జరగబోయో అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు ఏం ఒరగబెట్టిందో చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు భాస్కర్‌రావు, సర్పంచు అంజయ్య, ఉప సర్పంచ్ నర్సింహముదిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, చౌదర్‌పల్లి గ్రామ అధ్యక్షుడు కొండల్‌యాదవ్, ఈదులపల్లి శ్రీను, ఆనంద్, ఆర్‌కే గౌడ్, లాలయ్య, యాదయ్య, గణేశ్ ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించుకుందాం



తర్నికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి రూరల్, నవంబర్14: కల్వకుర్తి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మండల కోఆప్షన్ రుక్నుద్దీన్, తర్నికల్ గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ సురేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం తర్నికల్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అనునిత్యం ప్రజల మధ్య ఉంటే అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, పార్టీకి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, దేవయ్య, కృష్ణయ్య, వెంకటయ్య,మాణిక్యరావు, నర్సింహ్మా, చిన్నగౌడ్, రవి, పరశురాములు, మొగులాన్, మహేశ్,శివ, సత్యనారాయణ, బీరయ్య ఉన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ

కడ్తాల్, నవంబర్ 14: మండల పరిధిలోని మక్తమాదారంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ సోదరుడు బాలరాజు మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక నాయకులతో బాలరాజు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శి, సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ మంజుల, ఉప సర్పంచ్ గణేశ్, నాయకులు సాయిలు, చంద్రమౌళి, కృష్ణయ్య, నర్సింహాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, చెన్నయ్య, సత్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కోతలు

కడ్తాల్, నవంబర్ 14ః కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కోతలు తప్పవని, అర్ధరాత్రి బావుల దగ్గరికి పోయిన రోజులు మళ్లీ వస్తాయని ఎంపీటీసీ బొప్పిడి గోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు ఎన్నికలప్పుడే గ్రామాలు, ప్రజలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్‌యాదవ్, వార్డు సభ్యులు మల్లేశ్, పవన్, రవి, అలివేలు పాల్గొన్నారు.



అంజన్న సన్నిధిలో బీఆర్ఎస్ అచ్చంపేట అభ్యర్థి గువ్వల బాలరాజు దంపతులు

## పబ్బతి అంజన్నకు ప్రత్యేక పూజలు

ఊర్కొండ, నవంబర్14: మండల పరిధిలోని ఊర్కొండపేట పబ్బతి అంజనేయస్వామి ని అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు దంపతులు, జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి మంగళవారం తమ అనుచరులు, కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని మండల ఎంపీపీ రాదజంగయ్య, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు.



పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు